# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 30 జూన్ 2024


## చిన్నమండెంలో ఫిస్టల్ కలకలం

– బిసి రైతులపై గురజాల పాపారావు ఫిస్టల్‌తో దాడి

**చిన్నమండెం, జూన్ 29, ప్రభాత వార్త :**



చిన్నమండెం మండలం దిగువగొట్టివీడులో ఫిస్టల్ కలకలం రేపింది. దిగువగొట్టివీడుకు చెందిన పుల్లగూర శ్రీరాములు అనే రైతు పొలం దున్నుతుండగా స్థలం మాది అంటూ గురజాల పాపారావు అనే వ్యక్తి ఫిస్టల్‌తో దాడి చేశాడు. అలాగే ఫిస్టల్‌తో తలపై కొట్టడంతో రైతుకు తీవ్ర గాయాలైయ్యాయి. దీంతో గ్రామస్తులు వారించి ఫిస్టల్‌ను లాక్కోవడంతో నింధితుడు పరారైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు మండల పోలీసు స్టేషన్‌లో ఫిస్టల్‌ను గ్రామస్తులు, సర్పంచ్ కలిసి ఫిస్టల్‌ను అప్పగించారు. ఈ ఘటనపై గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకొన్న రాయచోటి రూరల్ సిఐ తులసీరామ్ చిన్నమండెం మండలం పోలీసు స్టేషన్‌కు చేరుకొన్నారు. ఈ మేరకు కేసు విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## యోగివేమన యూనివర్శిటీ వీసీ, రిజిస్ట్రార్ రాజీనామా



**వైవీయూ, జూన్ 29, ప్రభాతవార్త:**

యోగి వేమన విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య చింత సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య రాజీనామా చేశారు. రిజిస్ట్రార్ రాజీనామాను వీసీ ఆమోదం తెలిపారు. అనంతరం వైవీయూ వీసీ ఆచార్య చింత సుధాకర్ శనివారం సాయంత్రం రాజీనామా చేశారు. ఈ సమాచారాన్ని ఉన్నత విద్యా మండలి కార్యదర్శికి పంపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జీ రిజిస్ట్రార్‌గా వైవీయూ ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డికి వారు నియామక పత్రం అందజేశారు. ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. వివిధ విశ్వవిద్యాలయాలకు డిప్యూటేషన్‌పై వెళ్ళిన యోగి వేమన విశ్వవిద్యాలయం ఆచార్యులు ఇసి సురేంద్రనాథ్‌రెడ్డి, రామచంద్రారెడ్డి శనివారం తన మాతృ సంస్థ అయిన వైవీయూలో జాయిన్ అయ్యారు.

# అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 29, ప్రభాతవార్త:**



లక్కిరెడ్డిపల్లె మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రావాణా,క్రీడల శాఖ మంత్రి మండిపల్లె రామ్ ప్రసాదురెడ్డి పేర్కొన్నారు. మంత్రి అయిన మొదటి సారి లక్కిరెడ్డిపల్లెకు విచ్చేశారు. టిడిపి నాయకుడు అమీర్ కుమార్తె వివాహానికి ఆయన హజరై అనంతరం ప్రతి కార్యకర్తను పేరుతో పలకరించి అప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని, కార్యకర్తలు అధైర్యపడవద్దని అన్ని విదాల ఆదుకుంటామన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలాన్ని ఐదు సంవత్సరాలల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు, ముఖ్యంగా రామాపురం-లక్కిరెడ్డిపల్లెకు బస్సు సర్వీసును నడపాలని కోరగా తొందరలో రామాపురం, లక్కిరెడ్డిపల్లెకు బస్సు సర్వీసును ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే అక్కిరెడ్డిపల్లె బస్టాండకు బస్సులు మల్లించి ప్రయానికులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. మండలంలోని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అరీపుల్లా, ముక్తార్, కావళి ఆంజనేయులు, డాకట్ షఫీనాయక్, బాస్కరెడ్డి, మల్లికార్జున, వెంకటరామరాజు, చంద్రశేఖర్ శ్రీనివాసులు, కాంట్రాక్ట్ వెంకటరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీకి

# సిద్ధంగా ఉండాలి

జిల్లాలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ జరగాలి



**కడప, జూన్ 29, ప్రభాతవార్త**

శనివారం రాష్ట్ర సచివాలయం నండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ పింఛన్ల పంపిణీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ విజయరామరాజుతోపాటు, జెసి గణేష్‌కుమార్, డిఆర్‌ఓ గంగాధర్‌గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సిఎస్ విసి ముగిసిన అనతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూలై 1వ తేదిన పింఛన్ల పంపిణీకి అన్ని విధాలా సన్నద్ధం కావాలన్నారు. ఒకటో తేదిన 100 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి కావాలని, ఇందుకోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జూలై 1వ తేదిన ఉదయం 6 గంటల నుంచి ఖచ్చితంగా పింఛన్ల పంపిణీ మొదలు కావాలని ఆదేశించారు. పంపిణీ కార్యక్రమంపై మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. నియోజకవర్గ అధికారులు పింఛన్ల పంపిణీని ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. పింఛన్ల పంపిణీ కోసం బ్యాంకుల నుంచి అవసరమైన నగదు పూర్తిగా విత్ డ్రా చేసకున పాయింట్ పర్సన్‌లకు అప్పగించాలన్నారు. పింఛన్ల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా, విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## అతిసార వ్యాధి నిర్మూలనకు

# పరిశుభ్రత, నాణ్యమైన నీటి సరఫరా కీలకం

**రాయచోటి, జూన్ 29, ప్రభాతవార్త:**




అతిసార వ్యాధి నిర్మూలనకు పరిశుభ్రత మరియు నాణ్యమైన నీటి సరఫరా కీలకమని జిల్లా జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు అతిసార వ్యాధి నిర్మూలన ప్రచార కార్యక్రమం-2024పై జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, విద్య, ఐసీడీఎస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అతిసార వ్యాధి ఇప్పటికీ దేశంలో ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా ఉందని, భారతదేశ శాంపుల్ రిజిస్ట్రేషన్ సిస్టం ప్రకారం మన దేశంలో అతిసార వ్యాధి పట్ల చనిపోయే ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో 5.8 శాతం పిల్లలు అతిసార వ్యాధి వల్ల చనిపోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో అతిసార వ్యాధిని పూర్తిగా అరికట్టడానికి విద్య, వైద్య, గ్రామీణ నీటి సరఫరా మున్సిపాలిటీ తదితర శాఖల సమన్వయం ఎంతో అవసరమన్నారు. విద్యాశాఖను ఉద్దేశించి మాట్లాడుతూ అతిసార వ్యాధి కార్యక్రమంపై పిల్లలందరికీ అవగాహన కల్పించి పిల్లలకు ఈ వ్యాధిపై వ్యాసరచన పోటీలను నిర్వహించాలన్నారు. ప్రతి శాఖలో ఒక అధికారిని నోడల్ అధికారిగా నియమించి ఈ కార్యక్రమంపై సమన్వయపరచుకొని అతిసార నిర్మూలనకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జులై 1 నుంచి జులై 31 వరకు జరగబోయే డెంగీ వ్యతిరేక మాసోత్సవంపై పోస్టరును ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లు

# దైవంతో సమానం

**కడప వైద్య విభాగం, జూన్ 29, ప్రభాతవార్త:**



జులై 1వ తేదీ ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా శనివారం ఎంఎం హాస్పిటల్‌లో ప్రముఖ కీళ్ల వ్యాధులు డా.అబిద్‌ను కడప నగర టీడీపీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య ఘనంగా శాలువాతో సత్కరించి మెమెంటో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.అబిద్ తల్లిదండ్రులు డా.మహబూబ్ పీర్ డా.ముంతాజ్ బేగం డాక్టర్లుగా కడప నగర ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందించారని అలాగే వారి క ఉటుంబమంతా డాక్టర్లు కుటుంబంగా గుర్తింపు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సేవా సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరీముల్లా, ఏవో ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుశాఖలో మీ సేవలు అభినందనీయం

– పదవీ విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ

**రాయచోటి, జూన్ 29, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లాలో పదవి విరమణ పొందిన ఎస్ఐ, ఏఎస్సై, ఏఆర్‌హెచ్‌సీలను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఎన్నో వందల వృత్తులు ఉన్నాయని అన్నిటికన్నా ముందుండి ప్రజా సేవ చేయడంలో ప్రజలకు దగ్గరగా ఉండేది ఒక పోలీసు ఉద్యోగం మాత్రమే అన్నారు. జీవితంలో ఉద్యోగం అన్న తరువాత పదవీ విరమణ తప్పదన్నారు. పదవీ విరమణ అనంతరం తమ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎస్సై బ్రహ్మయ్య తన విధులు సమర్థవంతంగా నిర్వహించారని ఆయన సేవలు కొనియాడారు. ఏఎస్సై నరసింహులు పోలీసు శాఖలో 35 సంవత్సరాలు సేవలు అందించారన్నారు. ఏఆర్‌హెచ్‌సీ స్థాయిలో నేడు పదవీ విరమణ పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ డా.రాజ్‌కమల్, ఏఏఓ కృష్ణుడు, ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, హోంగార్డులు వెంకట చలపతి, ఎంటీఓ ఆర్ఐ పెద్దయ్య, ఆర్ఎస్సైలు దవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ గావించిన అవ్వారి అన్నప్ప

**బద్వేలు లీగల్, జూన్ 29 ప్రభాతవార్త :**



బద్వేలు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయ స్థానములో జూనియర్ అసిస్టెంటుగా పని చేయుచున్న అవ్వారి అన్నప్ప శనివారం పదవీ విరమణ చేయుట జరిగినది. పదవీ విరమణ కార్యక్రమం స్థానిక న్యాయ స్థాన ప్రాంగణములో సహ ఉద్యోగులు మరియు ఉన్నతాధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొని 39 సంవత్సరముల పాటు జూనియర్ అసిస్టెంటుగా విధులు నిర్వహించిన అవ్వారి అన్నప్పను దుశ్శాలువాతో సత్కరించి శేష జీవితం ప్రశాంతంగా గడపాలని కోరుకుంటూ ఆయన సేవలను కొనియాడారు. అన్నప్ప బద్వేలు నందే గాక కడప, నందలూరు, సిద్దవటం మొదలగు ప్రాంతాలలో తన సేవలను అందించి పై అధికారుల మన్ననలను పొందారు. శేష జీవితం కూడా ప్రశాంతంగా కొనసాగించాలని, రాబోయే తరాల తన హోదాలో గల ఉద్యోగులకు తగు సూచనలను ఎప్పటికప్పుడు అందిస్తూ వారికి మార్గదర్శకంగా నిలవాలని కోరుతూ ఆయన సేవలను కొనియాడారు.

## పడకేసిన పారిశుద్ధ్యం..

# విజృంభిస్తున్న జ్వరాలు, కామెర్లు

– పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

– కార్యాలయాలకే పరిమితమవుతున్న అధికారులు

**చిట్వేలి, జూన్ 29, ప్రభాతవార్త:**

ప్రతికూల వాతావరణంతో చిట్వేలి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దోమల ఉదృతి విపరీతంగా ఉంది. బ్లీచింగ్ చల్లడం, దోమల మందు పిచికారి తదితర కార్యక్రమాలను చేపట్టాల్సిన స్తానిక నాయకులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడంతో సీజనల్ వ్యాధులు పెద్దఎత్తున వ్యాపిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. జ్వరాలతో పలు గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డెంగీ, అతిసారా, మలేరియా వంటి వ్యాధులు దోమలు, కలుషిత తాగునీటితో ప్రభలే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అధికారులు నామ మాత్రపు చర్యలతో సరిపెట్టుకుంటున్నారు. మండల పరిధిలోని తుమ్మకొండ గ్రామంలో సుమారు 50 మందికి పైగా కామెర్ల వ్యాధితో ఇబ్బంది పడుతున్నారంటే ఆరోగ్య పరిస్థితులపై అధికారులు స్థానిక నాయకులు ఎంత మాత్రం దృష్టి సారిస్తున్నారో అర్థం అవుతోందని ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో తాగునీటి పరీక్షలు తరచూ జరగడం లేదన్న వాదనలు వినబడుతున్నాయి. ఏ కొందరు మినహాయిస్తే తక్కిన గ్రామ కార్యదర్శులు నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినబడుతున్నాయి. కొన్ని గ్రామాల్లో మినహా క్లాప్ మిత్రలచే చెత్త సేకరణ జరగడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ముందస్తు ఆరోగ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## రాజీమార్గమే రాజమార్గం

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 29, ప్రభాతవార్త:**

చిన్న గొడవలకు పోలీసు స్టేషన్కు కోర్టులకు వెల్లకుండా రాజీమార్గమే రాజ మార్గం మంచిదని అక్కిరెడ్డిపల్లె జడ్జీ షేక్ ఫైజున్నీసా పేర్కొన్నారు. శనివారం స్థానిక లక్కిరెడ్డిపల్లె కోర్టు నందు జాతీయ లోకాదలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈకాడా మొండి బకాయిలు, పాత కేసులు, సివిల్ కేసులు రాజీ మార్గంలో పరిష్కారం అయ్యాయి. ఈ సందర్బంగా మొండి బకాయిలు 28,59,002 వసూలూ అయిందని కోర్టు వర్గాలు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న చిన్న గొడవల వలన కుటుంభాలు వీదిపాల కాకుండా చూసుకోవాలని క్షణకావేశం తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఎల్ రామచంద్రారెడ్డి, చెన్నక్రిష్ణయ్య రెడ్డెన్న, బాగా సిబ్బంది పాల్గొన్నారు.



## టుటౌన్ పరిధిలో రౌడీ అల్లరిమూకల ఆటలను అరికట్టండి

**కడప వైద్యవిభాగం, జూన్ 29, ప్రభాతవార్త:**

కడప నగరంలోని టుటౌన్ ప్రాంతంలో రౌడీ అల్లరి మూకలు మత్తు పదార్థాలను సేవించి ప్రజలపై నిత్యం దాడులకు, గౌర్జన్యాలకు తెగబడుతున్నారని అలాంటి వారిని నివారించడంలో ఆ ప్రాంత పోలీసు ఎస్సై పూర్తిగా విఫలం చెందారని ప్రజలకు రక్షణ కల్పించలేని ఎస్సైని తక్షణమే సస్పెండ్ చేయాలని రాయలసీమ కమ్యూనిస్టు రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## స్కౌట్ శిక్షణతో

# క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందుతుంది



**సంబేపల్లె, జూన్ 29, ప్రభాతవార్త:**

స్కౌట్ శిక్షణతో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందుతుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. రాయచోటిలోని మండిపల్లి భవన్‌లో శనివారం ఉదయం మర్యాదపూర్వకంగా తనను కలిసిన అన్నమయ్య జిల్లా స్కౌట్స్ సెక్రటరీ, గైడ్ కెప్టెన్లతో ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అకడమిక్ క్యాలెండర్ ఆధారంగా స్కౌట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్తులలో క్రమశిక్షణ ఇవ్వాలన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం పెంపొందుతుందన్నారు. తల్లిదండ్రులు, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి స్కౌట్స్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా ప్రపంచ స్థాయి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కౌట్స్‌తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు, ఉన్నత విలువలు సమకూరతాయన్నారు. దీంతో పాటు విద్యార్తులలో మానసిక, శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. స్కౌట్ సర్టిఫికెట్ కల వారికి విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, గైడ్ కెప్టెన్ హేమలత, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్తులు పాల్గొన్నారు.

## టిడిపి హయాంలోనే రైతాంగానికి పెద్దపీట

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 29, ప్రభాతవార్త:**

తెలుగుదేశం ప్రభుత్వంలో రైతాంగానికి పెద్దపీట వేశారని మండల టిడిపి నాయకులు మాజి ఎంపిటిసి మధన్మోహన్-షఫీ నాయక్ ఆరీపుల్లా(స్టీవా)లు పేర్కొన్నారు. శనివారం అక్కిరెడ్కిపల్లె రైతు భరోసా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఉచితంగా, పట్టలు, డ్రమ్ములు 50 రైతులకు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే ప్రకృతి వ్యవసాయం కార్యక్రమం ప్రవేశపెట్టారని రసాయనికి ఎరువులు వాడడం వలన మానవాళిమనుగడకు ముప్పు ఉంటుందని ప్రతి రైతు తమ పొలాల్లో దొరికే మట్టి, ఆకుల, ఆవు పేడ, ఆవు మూత్రంతో పంచగవ్య, జీవామృతం, పచ్చ రొట్టె వంటి ఎరువులు తయారు చేసుకొని పొలాలకు ఉపయోగిస్తే పంట మంచి దిగుబడితో పాటు ఆహార ధాన్యాలను వాడితే మనిషికి ఎలాంటి రోగాలు రావన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గచూపాలని వారు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పట్టలు, కషాయాలు తయారు చేసుకొనుటకు డ్రముకమలను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అధికారి నాగార్జున, టిడిపి సీనియర్ నాయకులు సిద్దక వెంకటరామిరెడ్డి, వెంకటరామరాజు, ఉమామహేశ్వరెడ్డి, సురేంద్రరాజు సంజీవరాజు మల్లికార్జున, మండ్ల రామాంజనేయులు, వేమయ్య శివ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి



**తొండూరు, జూన్ 29, ప్రభాతవార్త ః**
ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని తొండూరు మండల విద్యాశాఖ అధికారిణి ఎన్.భారతి అన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సి. కొండారెడ్డి శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కె.వి.సుబ్బారెడ్డి అధ్యక్షతన మండలంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, ఎమ్మార్సీ సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్య సిబ్బందిని సంప్రదించాలి



**తొండూరు, జూన్ 29, ప్రభాతవార్త ః**
విద్యార్థినులకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని పీహెచ్‌సీ వైద్యురాలు రేష్మా అన్నారు. తొండూరులోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను శనివారం వైద్యాధికారిణి రేష్మా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతిగృహ:లో విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వంటగదులను, మరుగుదొడ్లను, విశ్రాంతి గదులను, నీటి వసతిని పరిశీలించారు. ఆరోగ్య సమస్యలుంటే ఆసుపత్రికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, ఆరోగ్య, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

– **వేంపల్లె ః** ప్రస్తుత సీజన్‌లో అతిసార వ్యాధిపై ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని తాళ్లపల్లె పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీసా బేగం సూచించారు. శనివారం వేంపల్లెలోని హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు వెంటనే సమీప ఏఎన్ఎంలను సంప్రదించాలని తెలిపారు. దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల గురించి సీహెచ్‌వో వెంకటరత్నం వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గోవిందు, ఉపాధ్యాయురాలు శ్రీవాణి, హెల్త్ సూపర్‌వైజరు వెంకటలక్ష్మి, సీహెచ్‌వో రాణి, ఏఎన్ఎం లక్ష్మి దేవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలి



**రాజుపాళెం, జూన్29, ప్రభాతవార్త .**
నేటిసమాజంలో ప్రతిఉద్యోగి తన పదవీకాలంలో బాధ్యతతోకూడిన విధులు నిర్వహించి ప్రజల మన్నను పొంది పదవీవిరమణ పొందాకా విశ్రాంతి పొందటంతోపాటు కుటుంబసభ్యులతో పూర్తి సమయం కేటాయించి మరోబాధ్యతను తీసుకొవటంతో కొత్త ఆనందం పొందుతారని ఎన్‌జిఓ అధ్యక్షులు డాక్టరు.రఘురామిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఇఓపిఆర్‌డి షాకీర్‌ఆలీఖాన్ అధ్యక్షతన జరిగిన రాజుపాళెం గ్రామసచివాలయం పంచాయితీ కర్యాదర్శి విజయలక్ష్మి పదవీవిరమణ కార్యక్రమంలో ముఖ్యఅథిధిగా హాజరైన ఎన్‌జిఓ అధ్యక్షులు రఘురామిరెడ్డి మాట్లాడుతూ విజయలక్ష్మి 37సంవత్సరాల సుదీర్ఘ పదవీకాలంలో ఎన్నోరకాల ఒడిదుడుకులను ఎదుర్కోని బాధ్యతతో కూడిన పదవికి న్యాయం చేసిందని కొనియాడారు.పలువురు అధికారులు ఆమె సేవలను కొనియాడారు, ఆమెతో కలిసి పనిచేసినవారు వారి అనుభూతిని ఆమె సేవాదృక్పదంను కొనియాడారు. అనంతరం ఆమె దంపతులను శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యాక్రమంలో అన్నిశాఖల అధికారులు, రాజకీయనాయకులు, ఎన్‌జిఓ నాయకులు,సిబ్బంది,బందు మిత్రులు పాల్గోని శుభాకాంక్షలు తెలిపారు.

## అంటురోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పులివెందుల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త ః**
ప్రస్తుత వర్షాకాలంలో నీటి కాలుష్యం ద్వారా అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజలందరు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. తాగునీటి పైపులైన్ల మరమ్మతులు, నీటి కాలుష్యం, తదితర వాటికి సంబంధించి ప్రజలు ఫిర్యాదు చేసేందుకు కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు 08568-295020, వాట్సాప్ ద్వారా 7093917530 నంబర్లకు ఏ సమయములోనైనా సంప్రదించాలని తెలిపారు.

## కోడిగుడ్డుకు రెండు వందల ఖాకీల కాపలా

– చర్చలతో ముగిసే దానిని సాగదీస్తున్న అధికారులు

**పులివెందుల, జూన్ 29, ప్రభాతవార్త ః**



పులివెందులలో నడిబొడ్డున కోడిగుడ్డుకు రెండు వందల ఖాకీలు కాపలాగా ఉన్నారు. పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలోని సర్కిల్‌లో ఒక వ్యక్తి కోడిగుడ్ల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. వైకాపా నాయకుల అండతో అక్కడ గంపలు, తోపుడుబండ్లపైన వ్యాపారం చేసుకునే చిరువ్యాపారులతో మామూళ్లు వసూలు చేస్తున్నాడని ఆరోపణలు రావడంతో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ వ్యాపారిని అక్కడ వ్యాపారం చేయొద్దని చెప్పడం, దానికి రాజకీయ దుమారంగా మారింది. వైకాపా నాయకులు అక్కడికి రావడంతో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత నిర్వహిస్తున్నారు. మూడు రోజులు అవుతున్నా కూడా ఎటువంటి పరిష్కారం లభించలేదు. దాదాపు రెండు వందల మంది పోలీసు సిబ్బంది రాత్రి, పగలు కోడిగుడ్ల అంగడి చుట్టూ కాపలా కాస్తున్నారు. అధికారులు ఇరువర్గాలను పిలిపించి చర్చలు నిర్వహించి సమస్య పరిష్కరించవచ్చు. కానీ ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్న అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. తెలిసిన సమాచారం మేరకు అయితే ఒక వ్యక్తి ప్రభుత్వ స్థలంలో బంకు పెట్టుకుని విక్రయాలు నిర్వహించకుండా బంకును తొలగించమని ఆదేశాలు జారీ చేసినట్లు, అందుకు ఆ వ్యక్తి బంకును తొలగించి వేస్తున్నట్లు, అది కూడా ప్రభుత్వ స్థలంలో ఉంటే ఆ అంగడిని తొలగించమని అధికారులు ఆదేశాలు జారీ చేస్తామని కూటమి నాయకులకు అధికారులు హామీ ఇచ్చినట్లు సమాచారం.

# అధికారం ఉందని అహంకారం చూపకండి

**పీలేరు, జూన్ 29 ప్రభాతవార్త:**



అధికారం ఉందని అహంకారం చూపి ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించడం తెలుగుదేశం పార్టీ శ్రేణుల సంస్కృతి సాంప్రదాయాలు కాదని నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం రాష్ట్రాభివద్ధికి ప్రాధాన్యత నివ్వడం తెదేపా లక్ష్యమన్నారు. దౌర్జన్యాలు, కక్ష సాధింపులు, కబ్జాలు, తప్పుడుకేసులు బనాయింపులు, వేధింపులు వంటి చర్యలకు ఎవరు పాల్పడవద్దని ప్రజాహితం మనకు ముఖ్యమన్నారు. పీరియడ్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల్లో ఇంటి స్థలాలు కేటాయింపులపై ప్రత్యేక బందంతో విచారణ చేపడుతామని అనర్హులకు లబ్దిచేకూరి ఉంటే తప్పక చర్యలు ఉంటాయని చెప్పారు. తెదేపా శ్రేణులు క్రమశిక్షణకు మారుపేరని ఎవరూ తొందరపడి భూకబ్జాలకు పాల్పడి పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని కోరారు. పార్టీ అభివద్ధికి పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తించుకుని వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో పనిచేసిన ప్రజా ప్రదినిధులు ప్రజాగ్రహానికి గురై ప్రస్తుతం భద్రత కోసం కోర్టులను ఆశ్రయించే పరిస్థితికి వచ్చారని అలాంటి పరిస్థితి భవిష్యత్తులో మనకు రాకుండా ప్రజలతో మమేకమై వారి సంక్షేమం అభివద్ధి కోసం కష్టపడదామని పిలుపునిచ్చారు. నల్లారి కుటుంబం 1962 నుంచి రాజకీయాల్లో ఉందని 15 సార్లు ఎన్నికల్లో పోటీచేశామని, తన తండ్రి అమర్నాధరెడ్డి 4సార్లు, అన్న కిరణ్‌కుమార్‌రెడ్డి నాలుగుసార్లు ఎమ్మెల్యేలుగా అసెంబ్లీలో అడుగుపెట్టారని, మాకుటుంబం నుంచి తొమ్మిదోసారి ఎమ్మెల్యేగా తాను అసెంబ్లీలో అడుగు పెట్టానని అన్నారు. రాజకీయాల్లో గెలుపు, ఓటమి సహజమని తెలుసుకోవాలన్నారు. ప్రజలకు సేవ చేయడంలోనే ప్రజా ప్రతినిధులకు తప్తి ఉంటుందని సేవా కార్యక్రమాలలో మొదటి ప్రాధాన్యత వారికి ఇవ్వాలని కోరారు. శాసన సభ ఎన్నికలతో మన పని పూర్తికాలేదని, ముందు ముందు మరెన్నో ఎన్నికలు కూడా ఉన్నాయని వాటిని దష్టిలో ఉంచుకుని మనం పనిచేయాల్సి ఉంటుందని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే అభిమానులు నుంచి గౌరవ సత్కారాలు, వినతులు స్వీకరించారు. ముందుగా తెదేపా, జనసేన, బీజేపీ పార్టీల శ్రేణులు ఎమ్మెల్యేలు స్థానిక మదనపల్లె మార్గంలోని సంజయ్‌గాంధీ డిగ్రీ కళాశాల వద్ద స్వాగతం పలికి బైక్‌ర్యాలీతో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సభ కార్యక్రమానికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో తెదేపా శ్రేణులు కోటపల్లె బాబురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అమర్నాధరెడ్డి,శివారెడ్డి, శ్రీనాధరెడ్డి, పురం రామమూర్తి, పోలిశెట్టి సురేంద్ర, వసంతలరాజ, లడ్డూజాఫర్, నారే సతీష్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సివిల్‌రైట్స్ డే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

**పీలేరు, జూన్ 29 ప్రభాతవార్త:**
సివిల్‌రైట్స్‌డే ని మండలంలోని అగ్రహారం పంచాయతీ ఆరేంవారిపల్లె ఎస్టీ కాలనీ నందు ఎంపీడీఓ ఉపేంద్ర ఆధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు నాయకులు మాట్లాడుతూ సివిల్‌రైట్స్‌డేలో తెలియజేసిన సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి చందాన అక్కడే ఉన్నాయి. పరిష్కారం కాలేదని అధికారులపై మండిపడ్డారు. వారు మాట్లాడుతూ కాలనీవాసులు ఇంటి నిర్మాణాలు పూర్తికావస్తున్నా బిల్లులు మంజూరు కాలేదని సంబంధిత అధికారులు స్పందించి కాలనీవాసులకు న్యాయం చేయాలని కోరారు. విద్యుత్ లైన్ లేక చీకటిలో కాలనీవాసులు భయబ్రాంతులకు గురవుతున్నారని, ఎవరైనా మరణిస్తే చెరువుగడ్డన వేసి కార్యక్రమాలు చేస్తున్నారని కావున స్మశాన వాటికకు స్థలాన్ని చూపించాలని సంబంధిత అధికారులను కోరారు. కాలనీలో అసంపూర్తిగా నిలిపివేసిన రోడ్ల నిర్మాణ పనులు పూర్తిచేయాలన్నారు. మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణికుమార్ మాట్లాడుతూ కాలనీలో బోరు మరమ్మతులు చేసి పైపులైన్ ఏర్పాటుచేసి సింథెటిక్స్ ట్యాంకు ఏర్పాటుచేయాలని సంబంధిత అదికారులను కోరారు. ఈపంచాయతీలో ఎస్టీ కాలనీ ఉందా అని ఎవరు గుర్తించడం లేదని ఎవరికి తెలియదని కావున కాలనీకి చెంచులక్ష్మి కాలనీగా నామకరణం చేయాలని , ఇళ్లు లేని వారికి ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. సమావేశం అనంతరం సంఘ నాయకులతో కలిసి కాలనీని ఎంపీడీఓ ఉపేంద్ర సందర్శించి మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమన్నారు. తహశీల్దారుతో చర్చించి సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటుచేసి కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి.టి. విజయకుమార్‌రెడ్డి, ఎస్ఐ- 2 రమణ,, ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ శ్రీరాములునాయక్, ఇన్‌చార్జి హౌసింగ్ ఏఈ బాలాజీనాయక్, వెలుగు ఏపీఎం లక్ష్మణరెడ్డి, వీఆర్ఓ కౌశిక్ అధికార యంత్రాంగం, బాస్ నాయకులు ముల్లంగి కష్ణయ్య, మల్లికార్జున, ఎమ్మార్పీయస్ నాయకులు గండికోట వెంకటేష్, మాలమహానాడు నాయకులు గట్టప్ప, ఆనంద, రెడ్డెయ్య పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ



**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 29, ప్రభాతవార్త:**
పట్టణ పరిధిలోని సంజీవనగర్ నందు శనివారం స్టాప్ డయేరియా కాంపెయిన్ మరియు సీజనల్ వ్యాధుల గురించి ర్యాలీ, అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.నాగరాజు మాట్లాడుతూ రెండు నెలలు అనగా జూలై 1వ తేది నుండి ఆగస్టు 31వ తేది వరకు స్టాప్ డయోరియా క్యాంపైన్ జరుగుతుందని, 5సంవత్సరముల లోపల పిల్లలను గుర్తించి వారికి డయేరియా ఏమైనా ఉందేమో చూసి వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్, జింక్ మాత్రలు వాడాలని, పిల్లలో డయోరియా రాకుండా తీసుకోవలిస జాగ్రత్తలు గురించి పిల్లలలో ఎక్కువగా డయేరియా కేసులు ఉంటే దగ్గరలోని ఆసుపత్రికి వెల్లాలని తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు బేదులు ఉంటే తమ సిబ్బందికి చెప్పాలని, సీజనల్ వ్యాధుల గురించి వివరిస్తూ ప్రస్తుతం వర్షాకాలం కావున నీరు నిల్వ ఉండటం వలన దోమలు ఎక్కువగా ఉంటాయని వాటి వలన మలేరియా, డెంగ్యూ వ్యాధులు వస్తాయి కావున నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు మరియు రేపలంట్స్ వాడాలని, జ్వరం వస్తే వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెల్లి రక్త పరీక్షలు చేసుకొని తగిన చికిత్స తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శివప్రసాద్ రెడ్డి, దినేష్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ వెంకటరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంకటేశ్వర్లు, శోభారాణి, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సీఓలు సుబ్బారెడ్డి, నాగజ్యోతి పాల్గొన్నారు.

## పూజారి, రామకృష్ణలు చేసిన సేవ అనిర్వచనీయం

**తంబళ్లపల్లె, జూన్ 29, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే వీఆర్‌ఓల సంఘం అధ్యక్షుడు పూజారి వెంకటరమణ, ఆఫీస్ సబార్డినేట్ రామకృష్ణలు చేసిన సేవలు అనిర్వచనీయమని తహసీల్దారు బ్రహ్మయ్య కొనియాడారు. శనివారం తహసీల్దారు కార్యాలయంలో పూజారి వెంకట రమణ, రామకృష్ణలు పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మండలంలో పూజారి వెంకటరమణ వీఆర్‌ఏగా పదోన్నతితో వీఆర్వోగా అవినీతి ఆరోపణలు లేకుండా నిజాయితీగా రైతుల రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఉన్నతాధికారులకు తల్లో నాలుకలా వ్యవమరించారని ప్రశంసించారు. వీఆర్వోల సంఘం అధ్యక్షుడుగా సాటి వీఆర్వోల సమస్యల పరిష్కారంలో ఆదర్శవంతుడయ్యారన్నారు. అనంతరం తహసీల్దారుతో పాటు రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ ఏవో ఆనంద్‌కుమార్, వీఆర్వోలు, వీఆర్‌ఏలు, పూజారి వెంకటరమణ, రామకృష్ణ దంపతులను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం కార్యదర్శి రమణ, వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు నాగేశ్వర, సర్వేయర్లు అల్తాఫ్, గణేష్, కంప్యూటర్ ఆపరేటర్ కిశోర్, వీఆర్వోలు భద్ర, శ్రీనివాసులు, మంజునాథ్, శ్రీరాములు, విశ్వం భరదరనాయుడు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## గండి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయండి



**వేంపల్లె, జూన్ 29, ప్రభాతవార్త ః**
గండి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి అన్నారు. శనివారం గండి దేవస్థాన అసిస్టెంట్ కమీషనరుగా బాధ్యతలు చేపట్టిన వెంకట సుబ్బయ్యను ఆయన కలిశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్‌తో కలిసి అసిస్టెంట్ కమీషనరును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండి క్షేత్రంలో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై దృష్టి సారించాలని కోరారు. నిత్యాన్నదానంలో భక్తుల సంఖ్య పెంచి ఎక్కువ మందికి స్వామివారి ప్రసాదం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కేసరి, నాగరాజా, దంపెట్ల హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి

– ఐటీఐ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి

**తంబళ్లపల్లె, జూన్ 29, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లెలోని శ్రీ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో చేరిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్టరు చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఐటీఐలో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, డ్రాఫ్స్‌మెన్ , సివిల్ కోర్సులకు 10 తరగతి పాస్ లలేదా ఇంటర్ ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులన్నారు జులై 24 లోపు తమ సర్టిఫికెట్లతో వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. ఐటీఐలో అడ్మిషన్ పొంది సాంకేతిక రంగంలో ఉన్నతమైన జీవితాన్ని పొందాలని ఆయన ఆకాంక్షించారు.

## రాష్ట్ర హోం మంత్రి అనితను కలిసిన జగన్ రాజు

**రాజంపేట అర్బన్, జూన్ 29, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేష్ రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనితను తేదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆదివారం కలిశారు. గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో పలు రకాల లా అండ్ ఆర్డర్ సమస్యలను హోం మంత్రి దృష్టికి తీసుకువెల్లినట్లు తెలిపారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఈ సంధర్భంగా జగన్‌రాజు తెలియజేశారు.



## ఎమ్మెల్యే పుట్టాను సన్మానించిన మేధా విద్యాసంస్థల అధినేత



**మైదుకూరు జూన్ 29, ప్రభాతవార్త :**
మైదుకూరు కడప రోడ్డులోని మేధా ఢిఫెన్స్ అకాడమిలో వివిధ ప్రవేట్ కళాశాలల, స్కూల్ యజమాన్యాల ఆధ్వర్యంలో శనివారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో విద్యాసంస్థల అభివృద్ధికై తనవంతు కృషి చేస్తానని అన్నారు. కష్టపడి నన్ను గెలిపించిన మీకు సేవచేసే అవకాశం కలిగినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మేధా విద్యాసంస్థల అధినేత చిన్నంశెట్టి నరసింహులు కృషిని కొనియాడారు. అలాగే మహిళలు మెప్మా ఉద్యోగులు సమస్యలపై వినతి పత్రం అందించారు. ఆర్టీసీ డ్రైవర్ల సమస్యలపై వినతిపత్రం తీసుకొని వాటిపైన పరిస్కారమార్గం చూపుతానని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నంశెట్టి నరసింహులు మాట్లాడుతూ సుధాకరన్న గెలుపు కొసం అహర్నిశలు పాటు పడటం జరిగిందని పుట్టా గెలుపు తథ్యం కాగా ఆనంద ఉత్సవాలతో విద్యారంగ వ్యవస్థలు అహ్వానం పలికారని మైదుకూరు శాసన సభ్యులుగా ప్రమాణంచేసి నియోజకవర్గంలో తొలిసారిగా విద్యా సంస్థలలో ఎమ్మెల్యేను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల, స్కూల్ యాజమాన్యాలు మరియు టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, ధనపాల జగన్, పందిటీ పెద్దయ్య, హరి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## బాలుడి మృతదేహానికి అంత్యక్రియలు

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 29,**
ప్రభాతవార్త: ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు 4సంవత్సరాలు గల బాబు రెడ్డి అనే చిన్నారి బాలుడు మరణించగా అంత్యక్రియలు చేయడానికి బంధువులు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్‌రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు.




## టిడిపి నాయకున్ని పరామర్శించిన మంత్రి



**రామాపురం, జూన్ 29, ప్రభాత వార్త :**
మండలంలోని చిట్లూరు గ్రామం ముసల్‌రెడ్డిగారిపల్లెకు చెందిన టిడిపి నాయకుడు గాలివీటి సురేంద్రకుమార్‌రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని శనివారం రాత్రి రాష్ట్ర మంత్రివర్యులు రవాణా, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆయనను పరామర్శించారు. ఆయనకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట టిడిపి నాయకులు వినోద్‌కుమార్‌రెడ్డి, దేవదర్శన్‌రెడ్డి, రామకృష్ణ గౌడ్, ప్రభాకర్, యోగాంజిల్‌రెడ్డి, ఓబులేసు, రమేష్‌రెడ్డి, దర్బార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం పూర్తయితే 7.20లక్షల ఎకరాలకు సాగునీరు




**వేంపల్లె, జూన్ 29, ప్రభాతవార్త ః**
పోలవరం ప్రాజెక్టు పూర్తయితే 7.20లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు లభిస్తుందని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు ప్రశ్నార్థకం అవడానికి ప్రధాని మోదీ, రాష్ట్రంలోని చంద్రబాబు, జగన్‌లే కారణం అని ఆయన మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కాంగ్రెస్ మానసపుత్రిక అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఎప్పుడు ప్రాజెక్టు పూర్తయి భూములు సస్యశ్యామలం అయ్యేవని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**దువ్వూరు, జూన్ 29, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కడప-కర్నూల్ జాతీయ రహదారిపై జిల్లెల్ల గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉదయగిరి అబ్దుల్ ఖాదర్ (36) మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన అబ్దుల్ ఖాదర్ తన పనుల నిమిత్తం ప్రొద్దుటూరుకు వెల్లి తిరిగి వస్తుండగా శుక్రవారం ద్విచక్ర వాహణం జాతీయ రహదారిపై ఉన్న డివైడర్‌ను ఢీకొంది. దీంతో అబ్దుల్ ఖాదర్ తలకు గాయం కావడంతో అక్కడ ఉన్న స్థానికులు 108వాహనం ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అబ్దుల్‌ఖాదర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్లు బంధువులు తెలిపాడు. ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో జీవనం కొనసాగిస్తూ ఉంటాడని అతను మృతి చెందడంతో భార్యా పిల్లలు అనాధలుగా మిగిలారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

## వెన్నల రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం

రూ.3లక్షలు ఆస్థినష్టం



**మదనపల్లెక్రైం, జూన్ 29 ప్రభాతవార్త :**
మదనపల్లె బైపాస్‌రోడ్డులోని వెన్నల రెస్టారెంట్‌లో షార్ట్ సర్క్యూట్ అయి అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు మూడులక్షల ఆస్థినష్టం వాటిల్లింది. మదనపల్లె అగ్నిమాపక అధికారి శివప్ప తెలిపిన వివరాల ప్రకారం మదనపల్లె రూరల్ మండలం కొండామర్రిపల్లె పంచాయితీఆలోని బైపాస్‌రోడ్డులో శనివారం మద్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడడంతో అగ్నిప్రమాదం జరిగిందన్నారు. విషయం తెలిసిన వెంటనే సిబ్బందితో వెళ్ళి మంటలను అదుపు చేశామన్నారు. అప్పటికే ప్రమాదంలో ఏసి బెడ్‌రూముల్లోని సుమారు రూ.లోలకు పైగా విలువగల పర్నీచర్ కాలిపోయినట్లు తెలిపారు.

## పుట్టాను సన్మానించిన డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం



**మైదుకూరు జూన్ 29, ప్రభాతవార్త :**
2024 సార్వత్రిక ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన పుట్టా సుధాకర్ యాదవ్‌ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి మరియు అధ్యాపక బృందం ఘనంగా సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా ఎన్నికకావడం వల్ల నియోజకవర్గ అభివృద్ధి కోరకు కృషిచేస్తాడనే నమ్మకం బల్లగఆ ఎర్పడిందని,ప్రాంతీయ ప్రజల అవసరాలు తీర్చడం ద్వారా సుస్థిరమైన మార్పులు తీసుకరాగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, ఆంగ్ల అధ్యాపకులు రాధారామ్, హిస్టరి అధ్యాపకులు రామేశ్వర్ రెడ్డి, ఆర్దిక శాస్త్ర అధ్యాపకులు సుబ్బరాయుడు, వృక్షశాస్త్ర అధ్యాపకులు పి.వి.కృష్ణారెడ్డి తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎర్రచందనం, కారు స్వాధీనం



**పీలేరు, జూన్ 29 ప్రభాతవార్తః**
రూ.20లక్షలు విలువచేసే ఎర్రచందనంతో పాటు కారును స్వాధీనం చేసుకున్నట్లు పీలేరు సంచారదళ నిఘా విభాగం డిఎఫ్ఓ సుబ్బారెడ్డి తెలిపారు. డీఎఫ్ఓకి అందిన రహస్య సమాచారం మేరకు రాయచోటి, రాజంపేట రోడ్డు నాయునివారిపల్లె సమీపంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఎర్రచందనం దుంగల్ని అక్రమ రవాణాకు తరలించడానికి ప్రయత్నించే క్రమంలో వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా వారు పారిపోయారన్నారు. కారును పరిశీలించగా అందులో 10 ఎర్రచందనం దుంగలు ఉండగా వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం, కారు విలువ సుమారు రూ.20లక్షలు ఉంటుందని అంచనా వేశారు. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి పారిపోయిన స్మగ్లర్ల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు డీఎఫ్ఓ తెలిపారు.

## కష్టపడ్డారు గుర్తింపు నిస్తాం ఆరీఫుల్లాతో లోకేష్

**కడప కార్పొరేషన్, జూన్ 29, ప్రభాతవార్త:**
ఐటీ శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా మంగళగిరిలో ఓ శుభ కార్యక్రమంలో కలిశారు. పార్టీ విజయంపై చర్చించినప్పుడు కార్యకర్తలు, నాయకులు మిత్రపక్షాల కార్యకర్తలతో సమన్వయం చేసుకొని పనిచేసిన తీరును మంత్రి నారా లోకేష్ కొనియాడారు. కడప జిల్లాలో పార్టీ అపూర్వమైన విజయం సాధించి పూర్వ వైభవాన్ని సంతరించుకొందని అందుకు సమిష్టి కృషి కారణమన్నారు. కడపలో పార్టీ కొరకు బాగా కష్టపడ్డారని తగిన సమయంలో తగిన గుర్తింపు ఉంటుందని ఆరీఫుల్లాకు లోకేష్ భరోసా ఇచ్చారని మాజీ డిప్యూటీ మేయర్ తెలిపారు.



# బౌ..బౌ..బౌ అంటూ భయపెడుతున్న కుక్కలు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు... పిల్లలపై తిరగబడుతున్న వైనం

**మదనపల్లె, జూన్ 29 ప్రభాతవార్త :**



మదనపల్లెలోని ప్రధానంగా ఆర్టీసి, బెంగుళూరు, చిత్తూరు బస్టాండు, పురవీధుల్లో ఎక్కడ చూసినా జనసంచారం గల ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీటిని నియంత్రించాల్సిన అధికారులు వీధుల్లో తిరుగుతున్న కుక్కలపై ఎలాంటిచర్యలు చేపట్టలేకపోతున్నారు. రాత్రింభవళ్ళు యదేచ్ఛగా వీధి కుక్కలు హల్‌చల్ చేస్తుండడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పాదచారులపై శునకాలు విరుచుకుపడుతున్నాయి. చిన్నపిల్లలు స్కూల్ నుంచి ఇంటికి వస్తుంటే పిల్లలను కరవడానికి వస్తున్నాయి. వీటి నుంచి రక్షించుకునే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. ఇలా బస్టాండు అవరణంలో అనేక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ప్రజలు కుక్కకాటుకు గురై కొందరు నిమ్మకుండిపోతున్నా, మరికొందరు జంకుతున్నారు. పట్టణంలోని ప్రధానంగా అప్పారావువీధి, త్యాగరాజవీధి, అప్పారావుతోట, దేవలంవీధి, అగడ్తవీధి, సంతబజారు, బెంగుళూరు బస్టాండు, బడేమకాన్, జామియా మసీదు వీధి, మున్సిపల్ కార్యాలయం ముందు, ఆర్‌ఆర్‌వీధి, గుండ్లూరువీధి, పంచరత్న థియోటర్, మదుసూదన్‌థియోటర్, అవంతిథియోటర్ వివిధ వీధుల తో పాటు సందు సందులోనూ గుంపులు గుంపులుగా శునకాలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. ఈ సునకాలను మున్సిపల్ అధికారులు పట్టుకొని దూరంగా వదిలివేయాలని పలువురు కోరుతున్నారు.



# దశ మారనున్న రైల్వే కోడూరు నియోజకవర్గం

**రైల్వేకోడూరు,జూన్ 29,ప్రభాతవార్త:**
రానున్న రోజుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తామని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి కింగ్ మేకర్ ముక్కా రూపానంద రెడ్డి కూటమి ఎమ్మెల్యే అరవ శ్రీధర్లు అన్నారు. శనివారం టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో పలు సమస్యలను జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి కార్యక్రమాలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా రైతులు కొరకు గాలేరు నగరి సృజన స్రవంతి, బైపాస్ రోడ్డు పెండింగ్ ప్రాజెక్టు పనులను రైతుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. గతంలొ ఉత్తుత్తి జీవోలతో కాలం గడిపిన వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిస్థాయిలో మరిచి దోచుకోవడం, దాచుకోవడం సరిపోయిందని అందుకే వారిని నియోజకవర్గ ప్రజలు క్రిందికి దించారని అన్నారు.ఇకమీదట అలా జరగకూడదని ఉద్దేశంతో ఉమ్మడి కూటమి జనసేన అభ్యర్థిని గెలిపించి రైల్వే కోడూరు నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు తీసేంతవరకు విశ్రమించేది



లేదని ముక్కా రూపానందరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు అరవ శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి కుమార్ రాజు, గుండయ్య నాయుడు, రమణా రెడ్డి సతీష్ రాజు, భాను రత్నం సల్మాన్‌తో పాటు తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు సిద్ధం

**కలికిరి, జూన్ 29, ప్రభాతవార్త:**
మండలంలోని 14 పంచాయతీల్లో జులై 1న పింఛన్లు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. శనివారం ఎంపీడీవో ప్రభాతవార్తతో మాట్లాడుతూ కలికిరి మండలంలో 7128 పింఛనుదారులకు గాను ప్రభుత్వం రూ.4.83 కోట్లు కలికిరి గ్రామీణ బ్యాంక్‌లో జమ చేయడం జరిగింది. నగదును శనివారం ఎంపీడీవో గ్రామీణ బబ్యాంకుకు వెళ్లి నగదు డ్రా చేసి పంచాయతీల్లోని కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి అందించడం జరిగింది. పింఛన్లు పంపిణీ చేసేందుకు కలికిరి మండలంలో 120 మంది ప్రభుత్వ సిబ్బందిని ఉపయోగిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. పింఛన్ల పంపిణీ కోసం ఇది వరకే పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామాల్లో ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎవరూ సచివాలయాల వద్దకు రాకూడదని దండోరా వేయించడం జరిగిందన్నారు. రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు జులై 1న ప్రభుత్వ ఉద్యోగులు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు. అదే విధంగా జులై 1 పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేసే విధంగా చర్య



లు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీలో పంచాయతీలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా పింఛన్లు పంపిణీపై నిర్లక్ష్యం వహిస్తే జిల్లా స్థాయి అధికారులకు నివేదికల పంపి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం ఏవో వేమ నారాయణ, ఈవోఆర్డీ పరశురాం, జూ.అసిస్టెంట్ సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## విద్యా సామగ్రి వితరణ

**పీలేరు,జూన్ 29 ప్రభాతవార్తః**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జి.కొత్తపల్లె నందు రూ.7 వేలు విలువ గల విద్యాసామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు ఎంపీటీసీ సూర్యనారాయణరెడ్డి, ఎల్లారెడ్డి మాట్లాడుతూ మేము కూడా ఈపాఠశాల పూర్వ విద్యార్థులమే మేము చదువుకునేటప్పుడు ఇన్ని సౌకర్యాలు ఉండేవి కావు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి పేద విద్యార్థులకు తమవంతు సహాయం నోటుపుస్తకాలు, పెన్నులు, పలకలు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు తమవంతు సహాయంగా విద్యాసామగ్రిని పంపిణీ చేశామన్నారు. పిల్లలందరూ కూడా ఉన్నతంగా చదువుకుని పాఠశాల, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఎంఈఓ రెడ్డిబాష మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు. అలాగే దాతలు కూడా ముందుకు వచ్చి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు కాబట్టి ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు. ఎంఈఓ-2 సుబ్రమణ్యంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం, ఇటు దాతలు ముందుకు వచ్చి మీకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. కాబట్టి మీరు సెల్‌ఫోన్లు, టీవలకు దూరంగా ఉంటూ మరింత బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు నాగమ్మ, ప్రసన్నలక్ష్మీ, సర్పంచి రెడ్డెయ్య, వెంకటరమణారెడ్డి, కమిటీ చైర్మన్ కవిత, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి పెన్షన్ అందజేస్తాం

**పీలేరు, జూన్ 29 ప్రభాతవార్తః**
అర్హులైన వద్దులు, వితంతువులకు జూలై 1 నుంచి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పథకాన్ని విజయవంతం చేయాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డు, గ్రామ సచివాలయ, గ్రామ పంచాయతీ అధికారులతో కలిసి జూలై 1న ఉదయం 6గంటల నుంచే అర్హులైన లబ్దిదారులందరికి రూ.7వేలు చొప్పున అందరికి పెన్షన్ అందజేయాలని సూచించారు. అధికారులతో పాటు తెదేపా, బీజేపీ, జనసేన శ్రేణులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు. జూలై నెలలో మూడు నెలల బకాయిలతో కలిపి రూ.7వేలు అందజేయడం జరుగుతుందని దాంతోపాటు నూతన పుస్తకాన్ని అందజేయాలన్నారు. ఆగస్టు నుంచి యధావిధిగా రూ.4వేలు పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల కోసం గత ప్రభుత్వం వికత రాజకీయాలు కోసం లబ్దిదారులకు ఎంతో క్షోభ పెట్టిందన్నారు. ప్రజల మద్దతుతో రాష్ట్రంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు



నెరవేర్చడం కోసం తక్షణ కర్తవ్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. సంక్షేమ పాలకుడు సామాజిక పెన్షన్ విధానానికి ఆధ్యుడు, స్వర్గీయ ఎన్టీఆర్ పేరును పెట్టి ఎన్టీఆర్ భరోసా గా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే మండలాల్లో ఎవైనా పెండింగ్ లో ఉన్న అభివద్ధి కార్యక్రమాలు జూలై 8లోగా నాదష్టికి తెస్తే 9న అసెంబ్లీ సమావేశాలు ఉంటాయని సంబంధిత మంత్రులు, ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి మంజూరు చేసుకుంటామన్నారు. ఈసమావేశంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి కలసికట్టుగా పనిచేద్దాం

కౌన్సిల్‌మీట్‌లో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



**మదనపల్లె, జూన్ 29 ప్రభాతవార్త :**
పట్టణాభివృద్ధికి కలసికట్టుగా పనిచేసి ఆదర్శవంతంగా పట్టణాన్ని అభివృద్ధి చేద్దామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే హాజరై ఎక్స్-ఆఫ్‌సియో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. తొలుత కౌన్సిల్‌హాలులో ఎన్‌టిఆర్ చిత్రపటాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. అనంతరం కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోనే సెలక్షన్‌గ్రేడ్ మున్సిపాలిటిగా ఉన్న మదనపల్లె మున్సిపాలిటిని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు శాయశక్తులా కృషి చేయాలన్నారు. ప్రధానంగా పట్టణంలో శానిటేషన్, రోడ్లు, వీధి దీపాలు, నీటిఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అనంతరం చైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ప్రతి ఒక్కరూ చర్చించి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఎమ్మెల్యే ఎక్స్‌ఆఫిసియా సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయడం అభినందనీయమన్నారు. చైర్‌పర్సన్‌తో సహా వైస్‌చైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాంలు, కౌన్సిలర్లు ఎమ్మెల్యేను ఘనంగా శాలువతో సత్కరించారు. టిడిపి కౌన్సిలర్ ఆర్‌కె.తులసీరామక్రిష్ణ ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. 32వ వార్డు కౌన్సిలర్ గాంధీ తోటి కౌన్సిలర్లు టిడిపి నాయకులతో కలసి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కౌన్సిల్‌హాలులో ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కమీషనర్ ప్రమీళ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసి లక్కీడిప్‌లో బహుమతులు ప్రధానం



**మదనపల్లె, జూన్ 29 ప్రభాతవార్త :**
ఆర్టీసి వన్‌డిపో పరిధిలో శనివారం తీసిన లక్కీడిప్ డ్రాలో గెలుపొందిన ముగ్గరికి బహుమతులు ప్రధానంచేసినట్లు డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. తంబళ్ళపల్లె-మదనపల్లె మార్గం నందు ప్రయాణించిన ప్రయాణీకులకు మదనపల్లె బస్టాండు నందు లక్కీడ్రా తీయడం జరిగిందన్నారు. మొదటి బహుమతి సంతోష్, రెండవ బహుమతి లక్ష్మీరెడ్డి, మూడవ బహుమతి పుష్పలతలు గెలుపొందారన్నారు. గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా వన్‌డిపోలో పనిచేస్తే పదవీవిరమణ పొందిన కండెక్టర్లు ఎస్ఎస్.వాసులు, ఢిల్లీబాబు, డ్రైవర్ డిఎన్.అలీలను ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు.

## నామమాత్రంగా ఉపాధిహామీ భహిరంగసభ




**నిమ్మనపల్లె, జూన్ 29 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన నిమ్మనపల్లె శ్రీ శక్తి భవన్ ఆవరణంలో శనివారం జరిగిన 18వ విడత ఉపాధి హామీ బహిరంగసభ వెలవెలబోయింది. అన్నిగ్రామాల నుంచి సభకు 10మంది కూడా గ్రామస్థులు, రైతులు రాకపోవడం విశేషం. విషయానికి వస్తే ఐదుమంది సిబ్బందికి మాత్రం రూ.5వేలు జరిమాన విధిస్తూ క్షేత్రసహాయకుడు రెడ్డప్ప, సాంకేతిక సహాయకురాలు దివ్యభారతికి క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డ్వామాపీడి మద్దిలేటి కలెక్టర్‌కు సిపారసు చేశారు. అదే విధంగా మండలంలోని క్షేత్ర స్థాయి, సాంకేతిక సహాయకులు, ఏపిఓ, కంప్యూటర్ ఆపరేటర్లు, ఏపిడిలకు షోకాజ్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలపారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఉపాధిహామీ రికార్డులు సరిగ్గా లేకపోవడం, బోర్డులు లేకపోవడం, ప్రతిచోట కొలతల్లో వ్యత్యాసం, ఎం బుక్కులు సరిగ్గా లేకపోవడం, ఉపాధి సిబ్బంది ఏమాత్రం ఉద్యోగాలు చేస్తున్నారో వారికే తెలియాలని పీడి విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో పీడితోపాటు ఎస్‌జేఎం లోకేశ్వర్‌రెడ్డి, ఏపిడి నందకుమార్, ఏపిఓ రమేష్, ఎస్ఆర్‌పి సుబ్బారావు, డిఆర్‌పిలు నరేంద్ర, శివకుమార్, రాజేష్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన బ్రాహ్మణ నేతలు

**కడప లీగల్, జూన్ 29, ప్రభాతవార్త:**
రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని శనివారం ఉదయం రాయచోటిలో గల తన క్యాంప్ కార్యాలయంలో తెదేపా బ్రాహ్మణ సాధికారత రాజంపేట పార్లమెంటు కన్వీనర్, న్యాయవాది జి.ఆదినారాయణ రావులతో బ్రాహ్మణ నేతలు ఆయనను కలిసి సన్మానించారు. జరిగిన ఎన్నికల్లో తెదేపా అధినేత ప్రస్తుత సీఎం నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోలో బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలు అమలుచేసేందుకు తమ వంతు కృషి చేయాలని మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని బ్రాహ్మణ నేతలు కలిసి కోరారు. రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణులంతా 95% తెదేపాకు ఓట్లు వేసి గెలిపించుకున్నారని ఈ సందర్భంగా ఆయనకు నేతలు గుర్తు చేశారు. ఇచ్చిన హామీలన్నీ అమలు పరిచి బ్రాహ్మణుల ఆర్థిక అభివృద్ధికి తెదేపా కృషి చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజంపేట, ఒంటిమిట్ట, నందలూరు, కోడూరు బ్రాహ్మణ నేతలు కలిశారు.

## ఎస్ఆర్‌ఐటీ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 29, ప్రభాతవార్త:**
సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం విశాఖపట్నానికి చెందిన ప్రముఖ కంపెనీ టాలెంట్‌లెడ్ వారు 2020-24 ఉత్తీర్ణులైన బీటెక్ మరియు ఎంబీఏ వారికి బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్, లీడ్ జనరేషన్ ఉద్యోగాల కోసం వర్చువల్‌గా నిర్వహించిన ఇంటర్వ్యూలో మౌనిక, శ్రావణి, నాగార్జున, లహరి, షేక్ ఇమ్రాన్ బాషా, కౌసల్య, జమీర్‌బాషా, చంద్రప్రశాంత్, వెంకట మంజునాథ, మహ్మద్ షమీర్, ఎంబీలో శరత్ కుమార్‌లు ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.3.6లక్షలు వేతనం ఇవ్వడం జరుగుతుందని ప్లేస్‌మెంట్ అధికారి సునీల్ తెలిపారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీలు ఉద్యోగాలు సాధించిన వారిని అభినందించారు. మొత్తం 11 మంది విద్యార్తులు ఎంపిక కావడం జరిగిందని టీపీవో తెలిపారు.



# ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా టార్పాలిన్ పట్టలు డ్రమ్ములు పంపిణీ

**చిన్నమండెం, జూన్ 29, ప్రభాత వార్త :**
మండలంలోని ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్సీ రైతులకు జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార సంఘం (పిఎంఎజెఎవై) పథకం ద్వారా డ్రమ్ములు, టార్పలిన్ పట్టలు శనివారం రవాణా, క్రీడాశాఖ మంత్రితి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సతీమణి, టిడిపి మండల ఇన్‌చార్జి హరిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం చేసి రైతులు వారి వ్యవసాయ పెట్టుబడులు తగ్గించి వ్యవసాయ దిగుబడులు పెంచుకొని మన ఆర్యోగంతో పాటు పర్యావరణాన్ని కాపాడాలని, అలాగే భూమి లేని నిరుపేదలు వారి ఇంటి ఆవరణంలో పెరటి తోటలు పెంచుకొని కుటుంబాలలో మొత్తం సభ్యులు మంచి ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ప్రతి ఒక్కరూ ఎదగాలని చెప్పారు.

ఈ డ్రమ్ములు సహాయంతో జీవామృతాలు, కషాయాలు చేసి పంటలు పండించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ రైతులు, టిడిపి నాయకులు, చిన్నమండెం మండలం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల టీం లీడర్ చందురెడ్డి, మండల పర్సన్ సుబ్రమణ్యాచారి, మార్కెట్ పద్మావతి, ఐబి శ్రీనివాసులు, చంద్రశేఖర్, యూనిట్ ఇన్‌చార్జిలు, డిజిటల్ ఇన్‌చార్జిలు, అన్ని గ్రామాల ఐసిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలను అధికారులు అరికట్టాలి

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 29, ప్రభాతవార్త:**
అక్రమ నిర్మాణాలు అరికట్టడంలో అధికారులు ఎందుకు చర్య తీసుకోవడం లేదని, అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వీడాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయం నందు కౌన్సిల్ సమావేశ భవణంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ముందుగా బాధ్యతలు స్వీకరించారు. పలువురు కౌన్సిలర్లు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ అధికారులు విధి నిర్వహణలో అలసత్వం తగదని, కౌన్సిల్ సభ్యులను అధికారులు గౌరవించాలని వివరించారు. పట్టణంలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని అధికారులు వెంటనే పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని అధికారులనూ ఆదేశించారు. పట్టణంలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టిపిఓ మునిరత్నం పనితీరు సరిగా లేదని పద్ధతి మార్చుకోవాలని సూచించారు. అతనిపై ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయని తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంధర్భంగా మురళీ, గౌస్, ఇర్ఫాన్ బాష, చరిత, వెంకటసుబ్బారెడ్డి, కమాల్‌బాషా, టిపిఓ మునిరత్నం డబ్బులు ఇవ్వనిదే ఏ పని చేయడని వారు ఆరోపించారు. అక్రమంగా కట్టడాలు కడుతున్న వాటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇంతవరకు ఒక కట్టడాన్ని కూడ కూల్చి వేయలేదన్నారు. ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ గౌరవ కౌన్సిల్ సభ్యులు వార్డులో సమస్యల గురించి చెబితే అధికారులు వెంటనే స్పందించాలన్నారు. వాటికి పరిష్కార మార్గం చూడాలన్నారు. అధికారులు ప్రతి పనిని పరిశీలించి ఏది అవసరమైతే వెంటనే వాటిని పరిశీలించి ఆ సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం అధికారులు పనిచేస్తారన్నారు. మున్సిపాలిటీ కూడ ప్రజా ప్రయోజనాల కోసమే పనిచేయాలన్నారు. సమావేశ భవణం రీ సౌండ్ వస్తుందని నీరు కారుతున్నాయని ఎందుకు సరిగా నిర్మించలేదని ఆయన అధికారులను ప్రశ్నించారు. గౌరవ కౌన్సిలర్లు ఏదైనా చెబితే అధికారులు ఫోన్ ఆఫ్ చేసుకోకుండా వెంటనే రిసీవ్ చేసుకోవాలన్నారు. వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అవినీతి అధికారులపై ఏమైనా ఆరోపణలు రుజువులు ఉంటే వెంటనే తన దృష్టికి రాతమూలంగా తీసుకొని రావాలని సూచించారు. ప్రభుత్వానికి తెలియజేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మున్సిపాల్టిలో అవినీతి తావు లేకుండా పనులు చేయాలన్నారు. ఇకనైనా అందరూ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మాజీ కౌన్సిలర్ శ్రీరామ ఓబులేసు మరణానికి కౌన్సిలర్‌లు అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. అనంతరం పారిశుధ్యం విశయమై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్లు బంగారు మునిరెడ్డి, ఖాజా మొహిద్దీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.





## మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన అజయ్‌స్వామి



**మదనపల్లెక్రైం, జూన్ 29 ప్రభాతవార్త :**
పట్టణానికి చెందిన ప్రముఖ అధ్యాత్మిక గురువు, శాస్త్రజ్ఞులు, గురుసేవా ఆశ్రమం నిర్వాహకులు అజయ్‌స్వామి రాష్ట్ర రవాణా, క్రీడా సాంస్కృతిక శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని శనివారం కలిశారు. అనంతరం ఆయన దుశ్శాలవతో సన్మానించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లెలోని శేషప్పతోటలో నిర్వహిస్తున్న శ్రీగురుసేవా ఆశ్రమానికి రావాలని ఆహ్వానించడం జరిగిందన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ వస్తానని చెప్పడం జరిగిందన్నారు.

## విరగబూసిన బ్రహ్మకమలాలు

**రామసముద్రం, జూన్ 29 ప్రభాతవార్త :**
రామసముద్రం మండలంలోని పెద్దకుర్పపల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామానికి చెందిన నాయునివారి గిరజమ్మ ఇంటి ఆవరణంలో బ్రహ్మకమలం పుష్పాలు విరగబూసాయి. ఈ పుష్పాలు గత మూడేళ్ళుగా జూన్, జులై మాసంలో పూస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలోని ప్రజలు పూలనుచూసి ఆనందపడుతున్నారు.



## వైభవంగా ప్రారంభమైన
# శ్రీవారి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు



**బద్వేలు అర్బన్, జూన్ 29, ప్రభాతవార్త :**
బద్వేలు పట్టణంలోని సిద్దవటంరోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ బ్రహ్మోత్సవాలు టిటిడి వేద పండితులు ఎ.మనోహరాచార్యులు,శిశ్యబృందం నరసింహకుమార్, హరిక్రిష్ణ, కృష్ణమాచార్యులు, పవన్‌కమార్, దినేష్ క్రిష్ణ, మంత్రోత్సవాల మద్య వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. సాయంత్రం భగవదనుజ్ఞ, విశ్వక్సేనారాధాన, పుణ్యహవాచరం, రక్షా బంధనం, మృత్యుంగ్రహణం, యాగశాల ప్రవేశం, అంకురార్పణ, గరుడపట ఆదివాసం, తీర్త ప్రసాద వినియోగంతో పాటు పలు రకాల విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, సతీమణి ధనలక్ష్మి, సెక్రటరీ గొడిసిపాటి అంకయ్య సతీమణి, రుక్మిణి,నిమ్మకాయల గురివిరెడ్డి, రమణ, గంగిరెడ్డి, సురేష్ బాబు,సాయి, అనీత్, సిద్దయ్య, సిరిగిరి నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఫల ప్రదమైన జాతీయ లోక్ అదాలత్

**బద్వేలు లీగల్, జూన్ 29 ప్రభాతవార్త :**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు కడప జిల్లాలోని అన్ని న్యాయ స్థానములలో చేపట్టిన జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం ఉదయం 10-30 గంటలకు బద్వేలు న్యాయ స్థాన పరిధిలోని బద్వేలు న్యాయ స్థాన ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ మరియు బద్వేలు సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మ శ్రీ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ నిర్వహించడం జరిగినది. ఈ లోక్ అదాలత్‌లో మొదటి బెంచి వై.జె.పద్మశ్రీ, సీనియర్ సివిల్ జడ్జి బద్వేలు, రెండవ బెంచి బి.గాయత్రి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు బెంచి మెంబర్లుగా ఎస్.వాసుదేవరావు, న్యాయవాది, జి.జె.ప్రభాకర్ రావు, న్యాయవాది, ఓ.ఎస్.వి.ప్రసాద్, సోషల్ వర్కరు, రూకల ఓబయ్య, సోషల్ వర్కరు మరియు సీనియర్ న్యాయవాదులు పి.వి.ఎన్.ప్రసాద్, ఈ.సి.ఓబుల్ రెడ్డి, పి.రాజేశ్వరరావు, ఆర్.ఆర్.వర్మ, డి.బ్రహ్మారెడ్డి, ప్రదీప్ కుమార్ పవార్, పి.శివ శంకర్ రెడ్డి, ఎస్.రమణారెడ్డి, మువ్వా నరసింహులు, సూర్యనారాయణ రెడ్డి, సురేష్, రాచపూడి సాయి కృష్ణ, డి.వి.ఎస్.కృష్ణ మరియు కక్షిదారులు, ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో రాజీ పడదగ్గ రు.1,32,10,148/- లు విలువ గల మొత్తము 327 వ్యాజ్యములు పరిష్కరించబడినవి. ఇందులో రు.75,78,800/-లు విలువ గల 314 క్రిమినల్ వ్యాజ్యములు రు.56,31,348/-లు విలువ గల 13 సివిల్ వ్యాజ్యములు పరిష్కరించబడినవి. ఈ సందర్భంగా న్యాయమూర్తులు ప్రసంగిస్తూ లోక్ అదాలత్ తీర్పులు భారత అత్యున్నత న్యాయస్థాన తీర్పులతో సమానమని, వీటికి అప్పీళ్ళు కూడా లేవని, కావున కక్షిదారులందరూ రాజీ పడదగ్గ యావత్తు సివిల్, క్రిమినల్ వ్యాజ్యములను భవిష్యత్తులో జరగబోవు ఈ లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించుకొని న్యాయ స్థానములకు వివిధ వ్యాజ్యములు పరిష్కరించుటలో జాప్యమును నివారించి సత్వర వ్యాజ్యముల పరిష్కారములకై అవకాశాన్ని కలుగజేయవలయునని తెలియజేశారు.



## గెవితిమ్మరాయస్వామి ఆలయంలో పూజలు



**రామసముద్రం, జూన్ 29 ప్రభాతవార్త :**
మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై వెలసిన గెవితిమ్మరాయస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్, అనీల్‌స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం పలు రకాల పుష్పాలతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో గెవితిమ్మరాయస్వామి ఆలయంలో మారుమ్రోగాయి.

## గెలుపు, ఓటములు సహజం



**పులివెందుల, జూన్ 29, ప్రభాతవార్త :**
వైకాపాకు చెందిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలో శనివారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తన నివాసం వద్ద, పార్టీ కార్యాలయం వద్ద వివిధ మండలాల నాయకులతోను, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఇంటి వద్ద మున్సిపల్ కౌన్సిలర్లతోను, పట్టణ నాయకులతోను సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పనులు చేసిన వాటికి బిల్లులు మంజూరు కాలేదని, మాకు సహాయం చేయాలని కౌన్సిలర్లు, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు ఎంపీకి విన్నవించుకున్నారు. వైఎస్‌ఆర్‌సీపీ ముఖ్యనేతలతో ఎంపీ అవినాష్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. గత కొంతకాలంగా కౌన్సిలర్లు పార్టీపై అసమ్మతితో ఉన్నారనే సమాచారంతో ఆయన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎవరూ అధైర్య పడవద్దని, అవసరమైతే కోర్టును ఆశ్రయిద్దామని భరోసా ఇచ్చారు. ప్రతి కార్యకర్తకు ఎటువంటి నష్టం జరిగినా ఆదుకుంటానని, అన్నివిధాలా అండగా ఉంటానని హామీఇచ్చారు. అలాగే వైఎస్ఆర్ కూరగాయల కాంప్లెక్స్‌కు కూటమి నాయకులు రంగనాథస్వామి కూరగాయల మార్కెట్ అని పేరు మార్చి బోర్డు పెట్టడంపైన న్యాయ పోరాటం చేద్దామన్నారు. మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసి మార్చిన పేరును కౌన్సిల్ తీర్మాణం లేనిదే ఎలా మారుస్తారని, ఫిర్యాదు చేయడం కోసం కౌన్సిలర్లతో సంతకాలు సేకరించారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉండటమే మా లక్ష్యం అని, ఎవరూ కూడా కూటమి నాయకులు పెట్టే ప్రలోభాలకు లొంగవద్దని, గెలుపు, ఓటములు సహజమని, ఎవరూ కూడా అధైర్యపడవద్దని తెలిపారు. అనంతరం లింగాల మండల కేంద్రం చేరుకుని అక్కడ స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హెడ్మాస్టర్‌కు ఘనంగా పదవి వరమణ సన్మానం



**నందలూరు,జూన్ 29,ప్రభాతవార్త:**
నందలూరు మండలం పరిధిలోని చింతకాయల పల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న ఎస్.శ్రీరాముల రెడ్డి పదవి విరమణ సందర్బంగా నందలూరు ఎం.ఆర్.సి.లో ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మాన సభ ఏర్పాటు చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు నాగయ్య, అనంతకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శ్రీ రాముల రెడ్డి వృత్తిపట్ల అంకిత భావంతో పనిచేశారని అతను చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు ఏ మహంకాలయ్య, షేక్.రౌఫ్ బాబు, పి లీలా కృష్ణయ్య, జి.కృపానందం, వై.మహేష్ బాబు, వెంకట సుబ్బయ్య, కే.రమేష్ జోషి, ఎం.హరినాథ్ మండలంలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విధ్యార్థుల, ఉపాధ్యాయుల అపూర్వ సమ్మేళనం

**కడప, జూన్ 29, ప్రభాతవార్త:**




గత 40సంవత్సరాలుగా కందుల విద్య సంస్థలో సుదీర్ఘ ప్రయాణంలో వేల మంది విధ్యార్థిని, విధ్యార్థులు ఉన్నతమైన స్థితిలో స్థిరపడ్డారు. వారిలో 1995-1999బ్యాచ్ వారి సిల్వర్ జూబ్లి 25సంవత్సరములు అయిన సంధర్భంగా పూర్వ విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. దీనికి ముఖ్య అతిధులుగా ఒకప్పటికి కెఎస్‌ఆర్ఎం కళాశాలలో పనిచేసే వైవియూ ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్రారెడ్డి, ఐఐటి నూజివీడు డైరెక్టర్ డాక్టర్ జయరామిరెడ్డి, డాక్టర్ ఎం.రామకృష్ణారెడ్డి, ఎక్స్ వైస్ ఛాన్సలర్ ఎస్వే యూనివర్సిటి ఎన్.వరప్రసాద్, ఎన్బీఏ, ఢిల్లీ డాక్టర్ ఎన్.కుమార స్వామి, టిడీన్ అండ్ ప్రొఫెసర్ వివిఐటి గుంటూరు, డాక్టర్ బి.బ్రహ్మయ్య, ప్రిన్సిపాల్ పీటర్స్, ఇంజనీరింగ్ కాలేజ్ హెచ్ఓడి మరెన్నో ఉన్నత సంస్థల్లో సేవలందిస్తూ, ప్రముఖులుగా పేరు గాంచిన వ్యక్తులు ఈ సమ్మేళణంలో పాల్గొని గత స్మృతులను నెమరుస్తూ వారు మాట్లాడుతూ కెఎస్‌ఆర్ఎం ఒక గొప్ప చరిత్ర కలిగిన విద్య సంస్థ. ఇక్కడ చదివిన వారు దేశ విదేశాల్లో అత్యున్నత సంస్థలలో సేవలూ అందిస్తూ కళాశాలకు గర్వకార్ణంగా నిలిచారన్నారు. ఇక్కడ చదవడం ఎపుడూ కూడ ఒక అదృష్టంగా భావిస్తాం అన్నారు. తమకు చదువు చెప్పిన గురువులను యాజమాన్యం వారిని ఘణంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎండీ మాట్లాడుతూ తమ సమస్తలో చదివిన విధ్యార్థులు ఉన్నతమైన స్థాయిలో ఉండటం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ముఖ్య నిర్వాహకులు అయిన జి.రవి శేఖర్, సిటిఎస్ సీనియర్ మేనేజర్ చంద్రశేఖర్, వారిని ఈ సంధర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డా.కందుల చంద్ర ఓబుళరెడ్డి, కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ, ట్రేజరర్ కందుల రాజేశ్వరమ్మ గారు, ప్రిన్సిపల్ డాక్టర్ మూర్తి, వివిధ విభాగాధిపతులు, డీన్‌లు, కెఎస్ఆర్ఎం అల్లుమిని విభాగాధిపతి శ్రీ మరియు సిబ్బంది, కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 19 కేసులు పరిష్కారం

**తంబళ్లపల్లె, జూన్ 29, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ ద్వారా 19 కేసులు పరిష్కారమయ్యాయి. జాతీయ లోక్ అదాలత్ ఇన్‌ఛార్జి జడ్జీ శిరీష ఆధ్వర్యంలో 14 క్రిమినల్ కేసులు, ఐదు సివిల్ కేసులు పరిష్కారంతో పాటు సెటిల్మెంట్ ద్వారా రూ.24,64,576, రికవరీ జరిగినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జనార్దన్‌రెడ్డి, ఏపీపీ రామకృష్ణ, అద్వకేట్లు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




### గుంజన నది రక్షణ గోడలో
# డొల్లతనంగా పనులు

- ఇసుక బండలు ఎర్ర ఇసుక, ప్లయాస్ వాడకం - కొరవడిన అధికారుల పర్యవేక్షణ





**చిట్వేలి, జూన్ 29, ప్రభాతవార్త:**
గుంజన నది ప్రవాహం నుంచి చిట్వేలి గ్రామంలోని బ్రాహ్మణ వీధి మొదలు గుంజన ఏరు వంతెన వరకు ఉన్న కుటుంబాలకు వరద తాకిడి లేకుండా విడతల వారీగా గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రయత్నంతో అనుమతులు లభించాయి. కాగా ప్రస్తుతం మూడు కోట్ల వ్యయంతో 300 మీటర్ల మేర నిర్మిస్తున్న ఈ రక్షణ గోడ నిర్మానం నాసిరకంగా కొనసాగుతోందని స్థానికంగా ప్రజల నుంచి విమర్శలు వినబడుతున్నాయి. గత మూడు నెలల నఉంచి తెల్లటి ఇసుక లభ్యత కాకపోవడం అందరికీ తెలిసిన విషయమే. పనులను వాయిదా వేయాల్సిన గుత్తేదారు ఎర్రటి ఇసుకను, ఫ్లయాస్‌ను విరివిగా వాడుతూ సుమారు 50 మీటర్ల మేర నిర్మాణం చేపట్టారని స్థానికులు విమర్శిస్తున్నారు. నిర్మాణంలోని ప్రతి అడుగును పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులకు ఈ విషయం తెలియదా? లేక తెలిసి ఊరుకున్నారా?? అన్న విమర్శలు స్థానికుల నుంచి గుప్పుమంటున్నాయి. జిల్లా అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## 'వార్త' కథనానికి స్పందన

- ప్రభుత్వ స్థలంలో బంకు తొలగింపు

**పులివెందుల, జూన్ 29, ప్రభాతవార్త :**
పులివెందుల పట్టణంలో చిరు వ్యాపారులపైన దందా అనే కథనానికి స్పందన లభించింది. బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలోని జగనన్న మార్ట్ కాంప్లెక్స్ వద్ద ఒక వ్యక్తి ప్రభుత్వ స్థలంలో బంకు, సర్కిల్‌లో చెట్టు కింద ఇంకొక దుకాణం పెట్టుకుని విక్రయాలు చేస్తూ చుట్టుపక్కల చిరువ్యాపారుల వద్ద మామూళ్లు వసూలు చేస్తున్నాడని శనివారం 'వార్త' దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించి మున్సిపల్, పోలీసు అధికారులు ప్రభుత్వ స్థలంలోని బంకును తొలగించాలని ఆ వ్యక్తికి ఆదేశాలు ఇచ్చి వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టారు. అలాగే సర్కిల్‌లో ఉన్న దుకాణం వద్ద కూడా నేడు కొలతలు నిర్వహించనున్నారు. ఆ దుకాణం కూడా ప్రభుత్వ స్థలంలో ఉన్నట్లు అయితే దానికి కూడా అధికారులు తొలగిస్తామని తెలిపారు. అలాగే చిరువ్యాపారులు ఎవరైనా కూడా ఈ రోజు నుండి ఎటువంటి మామూళ్లు ఇవ్వవద్దని అధికారులు చెప్పడంతో హమ్మయ్యా.. పీడ విరగడ అయింది అని చుట్టుపక్కల ఉన్న చిరు వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# నగరంలో కార్పొరేట్ వైద్య సౌకర్యాలు

**కడప వైద్య విభాగం, జూన్ 29, ప్రభాతవార్త:**
నగరంలో కార్పొరేట్ వైద్య సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషకరమని కడప ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నగరంలోని శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్‌లో ఆక్సిజన్ ప్లాంట్, ల్యాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి రావడం వల్ల జిల్లా వాసులు ఇతర ప్రాంతాలకు వైద్యానికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఇట్లా ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రైటర్ రామాంజనేయమ్మ మాట్లాడుతూ పీఎస్ఏ సిస్టం గాలి తీసుకుంటుందని చెప్పారు. కంప్రెసర్, డయర్‌ను ఉపయోగించి గాలిలో తేమను తీసివేస్తుందని పేర్కొన్నారు. రక రకాల పిల్టర్లు ఉపయోగించి దుమ్ము, ధూళి ఆయిల్ తీసివేసి స్వచ్ఛమైన గాలిని తీఉకుంటుందని తెలిపారు. పలు పరికరాలు, వాటి ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హోలిస్టిక్ ఆసుపత్రి సీఈవో శరత్ బాబు పాల్గొన్నారు.

